# అపరిచిత ఆకాశం కింద

మహెజబీన్

"చీరరా, చీర" అన్నాడు అనిరుధ్.

అమెరికాలో చీర కట్టుకున్న అమ్మాయిని ఎప్పుడూ చూడనట్టు ఏంటా మాటలు" అన్నాడు ఇంద్రనీల్.

"ఈ అమ్మాయి అమెరికా అమ్మాయిలా లేదు. ఇండియా నుండి ఈమధ్యనే వచ్చిన తెలుగమ్మాయిలా వుంది"

"నీకెలా తెలుసు?"

"కనిపించడంలేదూ- మన ఊరి చీర, జాకెట్టు, కాళ్ళకు వెండి గొలుసులు, షోలాపూర్ చెప్పులు? వ్యానిటీ బ్యాగ్ తగిలించుకుని ఎంత దర్జాగా నడిచివెళ్తోందో!"

"అయితే మనకేంటి?"

"అపురూపమైన దృశ్యంరా, మన్‌హాటన్‌కే అందం తెచ్చింది"

"అయితే నువ్వు ఈ దృశ్యం చూస్తుండు. నేను మ్యూజియం చూసి వస్తాను"

"మ్యూజియం ఎప్పుడైనా చూడొచ్చు. అమ్మాయిరా, మన ఇండియా అమ్మాయి. వెళ్ళి పలకరిద్దాం"

"నాకంత అవసరం లేదురా"

"అవునురా, నీకసలు ఒక్క అమ్మాయి కూడా పరిచయం ఉన్నట్టు లేదు. పోనీ మగ స్నేహితులెవరైనా వున్నారా?"

అనిరుధ్ భుజం మీద చెయ్యి వేసి, "నువ్వేరా నా బాయ్‌ఫ్రెండ్!" అన్నాడు ఇంద్రనీల్.

"అబ్బే, మనం ఆ బాపతు కాదు" అన్నాడు అనిరుధ్- అంటూనే అటు చూసి, "సబ్‌వే వైపు వెళ్తుందిరా, మనమూ వెళ్దాం" అన్నాడు.

"ఇండియా నుండి సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌గా ఇక్కడికి వచ్చింది అమ్మాయిల వెంట పడటానికా?"

"నువ్వు మాట్లాడకు; రా!"

ఇద్దరూ సబ్‌వే వైపు వెళ్ళారు. సరిగ్గా ఆ అమ్మాయికి ఎదురుగా వచ్చే ఎస్కలేటర్ ఎక్కారు.

అదే సమయంలో మధుబని పైకి చూస్తూ రిలాక్స్‌డ్‌గా నిలబడింది ఎస్కలేటర్ మీద. మధుబని ఎక్కిన ఎస్కలేటర్ పైకి వెళ్తోంది. అనిరుధ్, ఇంద్రనీల్ ఎక్కిన ఎస్కలేటర్ కిందికి వస్తోంది. ఎదురుపడ్డారు. పలకరింపుగా నవ్వారు. చేయి ఊపింది మధుబని. అంతే చాలు అనుకుని మళ్ళీ పైకి వెళ్ళారు. పరిచయం చేసుకున్నారు. బిజినెస్ కార్డులు మార్చుకున్నారు. కేఫెటిరియాలో కాఫీ తాగాక ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

** ** **

"ప్రస్తుతం అమెరికా సాఫ్ట్‌వేర్ రంగం సంక్షోభంలో ఉందికదా! దీని ప్రభావం ఇండియాలో చాలా బలంగా పడిందట, మా వదిన చెప్పింది ఫోన్‌లో" అంది మధుబని.

"కొద్దిరోజులే మధు, మళ్ళీ మామూలైపోతుంది" అన్నాడు ఇంద్రనీల్.

"మా ఉద్యోగాలకు ఏమీ ప్రమాదం లేదు. కాని చాలా తెలుగు కుటుంబాలు, అంటే మన ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ అయోమయంలో ఉన్నారు" అన్నాడు అనిరుధ్.

ఒక చైనీస్ రెస్టారెంట్‌లో కూర్చొని నూడుల్స్ తింటున్నారు మధు, అనిరుధ్, ఇంద్రనీల్.

"నీ జాబ్ ఎలావుంది మధు?" అన్నారు ఇద్దరూ.

"మా సంస్థ- సఖి ఫర్ సౌత్ ఏషియా, డొమెస్టిక్ వయొలెన్స్ మీద పనిచేస్తుంది. సౌత్ ఏషియా నుండి వచ్చిన స్త్రీలకు కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే మా సంస్థ వాళ్ళకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ఫేమిలీ కౌన్సెలింగ్" చెప్పింది మధుబని.

"ఎక్కువ కంప్లయింట్స్ ఏదేశం వాళ్ళ నుండి వస్తాయి?" అడిగాడు ఇంద్రనీల్ ఆసక్తిగా.



"మనదేశం నుండే. అందులోనూ ఎక్కువగా మన తెలుగు కుటుంబాల నుండే" సీరియస్‌గా చెప్పింది మధుబని.

"మేం చాలా మంచివాళ్ళం. మాకింకా పెళ్ళికాలేదు. భార్యను బాగా చూసుకుంటాం" నవ్వుతూ చెప్పారు ఇద్దరూ.

అలా చాలాసార్లు కలుసుకున్నారు ఆ ముగ్గురూ. మధుబనికి ఇంద్రనీల్ అంటే ఇష్టం అని అర్థమైంది అనిరుధ్‌కి.

** ** **

విశాలమైన రోడ్డు పక్కగా నడుస్తున్నారు ఇంద్రనీల్, మధుబని.

కార్ పార్కింగ్ పెద్ద సమస్య న్యూయార్క్‌లో. "గరాజ్ దొరకలేదు. పార్క్ చేసి నడుచుకుంటూ నీ దగ్గరికి వచ్చేసరికి కాస్త ఆలస్యమైంది, సారీ" అన్నాడు ఇంద్రనీల్.

చెయ్యి పట్టుకుని కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు.

"ఇలా నడవడానికి అమెరికా కాబట్టి సరిపోయింది. మన ఊళ్ళలో అయితే ఈపాటికి ఊరంతా తెలిసిపోయి వుండేది" అంది మధుబని.

"చెయ్యి పట్టుకోవడానికి, ముద్దు పెట్టుకోవడానికి అమెరికా అవసరంలేదు. ఇండియా చాలు" అన్నాడు చిరుకోపంతో.

ఇంద్రనీల్ తల దగ్గరకి వంచి, ముద్దుపెట్టి "ఇండియాలో అయితే ఇలా రోడ్డు మీద ముద్దు పెట్టలేం కదా!" అంది. కాఫీషాప్‌కి వెళ్ళారు ఇద్దరు.

"మనిద్దరికి ఒకటి చాల్లే. ఇండియాలో ఫిల్టర్ కాఫీలాగుండదుగా. అమెరికాలో కాఫీ అంటే వేడినీళ్ళు తాగినట్టే" అంది.

అక్కడికి ఇద్దరు అమ్మాయిలొచ్చారు. వాళ్లను చూసి ఇంద్రనీల్ చేయి గుండెకు తగిలేటట్టు దగ్గరగా జరిగి నిలబడింది మధుబని.

ఆ అమ్మాయిలిద్దరు వీళ్ళని గమనిస్తున్నారు.

"నీ అదృష్టానికి వాళ్ళు అసూయపడాలనా అలా చేసావు?"

అవునన్నట్టు తల ఊపింది మధుబని.

"అడక్కుండా వరం ఇచ్చినందుకు థాంక్స్" అన్నాడు ఇంద్రనీల్.

** ** **

ప్రియమైన మధు,

నీ ఈమెయిల్స్, ఉత్తరాలు అన్నీ అందాయి. ఎలా ఉన్నాడు నీ ఇంద్రనీల్? మీ ప్రేమ ఎంతవరకు వచ్చింది? అలా ప్రేమిస్తూనే వుంటావా, పెళ్ళి చేసుకునే ఆలోచన ఏమైనా వుందా? ఇక్కడికి రాకు. పిహెచ్‌డిలు చేసినవాళ్ళు పిల్లలకు ట్యూషన్ చెప్పుకుంటున్నారు. నీకు ఉద్యోగం దొరకదు. ఫెమినిజం, సింగిల్ లివింగ్, లివింగ్ టుగెదర్ లాంటి పనికిమాలిన విషయాలు మాట్లాడటం మానెయ్యి. ఫెమినిజం మాట్లాడే వాళ్ళందరికీ కుటుంబం, భర్త, పిల్లలు అన్నీ వున్నాయి. అమెరికన్ జీవన విధానంలో కూడా పార్టీకి వెళ్ళాలంటే పక్కన మగవాడుండాలి. మన దేశంలో ఒంటరిగా ఉండే ఆడపిల్ల పబ్లిక్ ప్రాపర్టీ లాంటిది. ఎవరైనా వాడుకోవచ్చు. ఈ ప్రాపర్టీ రూపాయి విలువ చేయదు. వెనక ఒక మగవాడు ఉన్నాడంటే ఆ ఆడపిల్ల కబ్జా ప్రాపర్టీ లాంటిది. దాన్ని ఎవరూ వాడుకోరు. ఎవరితో ప్రమాదం ఏమీలేదు. కాని గౌరవించరు. నీ వెనక భర్త వుంటే నువ్వు లీగల్ ప్రాపర్టీవి. లీగల్ ప్రాపర్టీ విలువైనది. దానికి చట్టం రక్షణనిస్తుంది. సమాజం గౌరవిస్తుంది.

నా మాట విని ఇంద్రనీల్‌తో మాట్లాడి పెళ్ళిచేసుకో. నీ పెళ్ళి నువ్వు చేసుకున్నావంటే మీ అన్నకు భారం తగ్గుతుంది. లక్షలు లక్షలు కట్నం ఇవ్వాలి. మీ చెల్లెలికి

పెళ్ళిచేయాలి కదా. నువ్విక్కడికి వచ్చావంటే మీ నాన్న నిన్ను ఏ సారా కాంట్రాక్టరుకో ఇచ్చి కట్టబెడ్తాడు. నా మాట విని జీవితాన్ని తెలివిగా మలుచుకో. పనికిమాలిన నీ పిహెచ్‌డి భోగిమంటల్లో వేసి తగలబెట్టు.

ఒక డాలరు ఖర్చు పెట్టేటప్పుడు యాభైసార్లు మన రూపాయిని గుర్తు చేసుకో. అన్నట్టు బంగారం ధర తగ్గింది. డబ్బులు పంపావంటే నీకూ, మీ చెల్లికి నగలు చేయిస్తాను.

మీ వదిన మైత్రేయి

సుదీర్ఘమైన వదిన ఉత్తరం చాలాసార్లు చదివింది మధుబని. "నేను ఎవరి ప్రాపర్టీని కాదల్చుకోలేదు వదిన" మనసులో అనుకుంది.

** ** **

"నీల్, నాకు అర్జంటుగా పేయింగ్ గెస్ట్ ఎకామిడేషన్ కావాలి. ఇప్పుడు నన్ను హోస్ట్ చేస్తున్న వాళ్ళు ప్యారిస్ వెళ్తున్నారు. ఫ్రెండ్స్ ఎవరైనా నన్ను హోస్ట్ చేస్తారా?" అడిగింది.

"నేను ఫ్రెండ్‌ని కానా, నా దగ్గర వుండు" అన్నాడు ఇంద్రనీల్.

"మన స్నేహం దెబ్బతింటుందేమో"

"అలాంటిదేమీ జరగదు. ప్లీజ్ నామాట కాదనకు" అభ్యర్థించాడు ఇంద్రనీల్.

మరుసటి రోజు ఇంద్రనీల్ ఎపార్ట్‌మెంట్‌కి మారిపోయింది మధుబని.

** ** **

ఆరోజు ఇంద్రనీల్ ఫ్రెండ్స్ అందర్నీ ఎపార్ట్‌మెంట్‌కి పిలిచాడు మధుబనిని పరిచయం చేయడానికి.

లయగా మోగిన కాలింగ్‌బెల్ శబ్దానికి తలుపుతీసింది మధుబని. ఎదురుగా ఇంద్రనీల్. "చాలా అందంగా వున్నావు" అన్నాడు.

"రోజూ చెప్పే మాటేగా థాంక్స్" అంది.

లోపలికి వచ్చాడు ఇంద్రనీల్.

ఇల్లంతా అందంగా సర్ది కనిపించింది. పోచంపల్లి తెరలు ఆ ఇంటికి కొత్త అందాన్ని తెచ్చాయి. ఇండియా నుండి తెచ్చుకున్న శాండిల్ క్యూబ్స్ పరిమళం ఇల్లంతా వ్యాపించింది.

చుట్టూ పరికించి చూసి "నా ఇల్లు, నా జీవితాన్ని కూడా మార్చేశావు మధు. నువ్వు, నేను, మన ప్రేమ ఇలాగే వుంటే జీవితంలో ఇంకెలాంటి కోరికలు లేవు నాకు" అంటూ మధుబనిని దగ్గరికి తీసుకున్నాడు.

"హైదరాబాద్‌లో కళాంజలిలో అడుగుపెట్టినట్టుంది" అంటూ లోపలికి వచ్చాడు అనిరుధ్.

అనిరుధ్‌తోపాటు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకల నుండి వచ్చిన ఫ్రెండ్స్ వచ్చారు.

"త్వరలో పెళ్ళి చేసుకోబోతున్నామని చెప్పమంటావా ఫ్రెండ్స్‌కి?" అడిగాడు ఇంద్రనీల్.

"కలిసి వుంటున్నాం అని చెప్పు, పెళ్ళి సంగతి తర్వాత" అంది మధుబని.

"రెండూ ఒకటేగా"


"కాదు. పెళ్ళి అవగానే మగవాళ్ళు మారిపోతారు. మన తెలుగు అబ్బాయిలు ముఖ్యంగా, నా జీవితం ఇంకొకరి చేతిలోకి వెళ్ళడం నాకు ఇష్టంలేదు. మేరేజ్ ఇన్‌స్టిట్యూషన్ అలాంటిది" చెప్పింది మధుబని.

"నా మీద నమ్మకం లేదా?"

"ఉంది. కాని పెళ్ళి వద్దు. ఫ్రెండ్స్‌గా వుందాం"

"ఇంద్రనీల్, ఇప్పుడు నీ ఇల్లు సౌత్ ఏషియా లాగుంది" కామెంట్ చేసారు ఫ్రెండ్స్.

"మనం అంతా ఎప్పుడైనా గొడవపడి విడిపోతామేమోనని భయంగా వుంది. ప్రపంచంలో ఇక మీద యుద్ధం అంటూ జరిగితే అది ఏషియా ఖండం మీదనే. అందులో పాల్గొనే దేశాలు మూడో ప్రపంచ దేశాలు"



ఫ్రెండ్స్ చెప్తూ నవ్వుతున్నారు.

"ఇతను పీటర్, నా ఫ్రెండ్" అంటూ ఒక ఆఫ్రికన్ అమెరికన్‌ని పరిచయం చేశాడు అనిరుధ్. ఇతను న్యూజెర్సీలో ట్రాష్ కలెక్ట్ చేసే పని చేస్తాడు. ట్రాష్‌ను చూసి అది ఏ దేశం వాళ్ళు పడేసారో చెప్పగలడు. ఇతనికి ఈ మధ్య ఓ ట్రాష్ క్యాన్‌లో ఓ ఎన్వలప్ కనిపించింట. అందులో కొన్ని కాగితాలు వున్నాయి. ఆ భాష ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నాడు. ఆ అక్షరాలు చూడగానే నవ్వు వస్తుంది అంటున్నాడు. ఆ ఎన్వలప్ పట్టుకుని చాలామందిని అడిగాడట ఆ భాష ఏదో చెప్పమని. ఎవరూ చెప్పలేకపోయారు. ఎవరో అన్నారట "రకరకాల నాగరికతలు, భాషలు ఇముడ్చుకున్న భారతదేశంవాళ్ళ దగ్గర ప్రయత్నించ"మని. నిన్న ఒక ఇండియన్ రెస్టారెంట్ కెళ్ళి చూపిస్తే ఇది మాత్రం ఇండియన్ లాంగ్వేజీ, కాని మాకు రాని భాష అన్నారట. ఇప్పుడు నా దగ్గరికి వచ్చాడు. పీటర్‌కి రకరకాల లైఫ్‌స్టైల్స్, కల్చర్స్ అంటే ఇష్టం, ఆర్టిస్ట్ కూడా" అన్నాడు అనిరుధ్.

**"మా ఉద్యోగాలకు ఏమీ ప్రమాదం లేదు. కాని చాలా తెలుగు కుటుంబాలు, అంటే మన ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ అయోమయంలో ఉన్నా రు" అన్నాడు అనిరుధ్. ఒక చైనీస్ రెస్టారెంట్‌లో కూర్చొని నూడుల్స్ తింటున్నారు మధు, అనిరుధ్, ఇంద్రనీల్.**

"ఎన్వలప్ కారులో వుంది, వెళ్ళి తేనా?" అడిగాడు పీటర్.

"ఆఁమళ్ళీ ఎక్కడ వెళ్తావులే రేపుచూడొచ్చు" అన్నాడు అనిరుధ్.

ఆ సాయంత్రం వాళ్ల మధ్యకి నవ్వుల్ని మోసుకొచ్చింది. వాళ్ళవాళ్ళ దేశాల పాటలు పాడుతూ ఆహ్లాదంగా గడిపారు.

** ** **

"మధు, లంచ్ టైంలో ఫోన్ చేయలేదు ఎందుకని?" అడిగాడు ఇంద్రనీల్.

"ఆ టైంలో ఒక కంప్లయింట్ అటెండ్ చేయడానికి బయటకు వెళ్ళాను. పేఫోన్ నుంచి చెయ్యాలనుకున్నానుకాని పర్స్‌లో కాయిన్స్ లేవు. అన్నీ డాలర్ బిల్లులే వున్నాయి. కాబట్టి చేయలేకపోయాను"అంది మధుబని.

"మధు, ఎప్పుడూ కొన్ని కాయిన్స్ రవికలో దాచి వుంచుకో. నాతో మాట్లాడటానికి పనికివస్తాయి"

"అమెరికాలో రవికేమిటి? టీషర్ట్"

"సరే, ఏదో ఒకటి. కొన్ని కాయిన్స్ దాచిపెట్టుకో ఎమర్జెన్సీలో పనికివస్తాయి" అన్నాడు ఇంద్రనీల్ నవ్వుతూ.

** ** **

ఆరోజు రాత్రి మధుబని వదిన ఫోన్ చేసింది. మధుబని అలా ఇంద్రనీల్ ఇంట్లో ఉండడం ఆమెకు ఏమీ నచ్చలేదు. మధుబనికి చాలా జాగ్రత్తలు చెప్పింది. "మన ఆశయాలు, మన అభిమానం మగవాళ్లకు ఉపయోగపడతాయి. మన ఫెమినిజం వల్ల మగవాళ్ళు బెనిఫిట్ పొందుతారు. చివరికి మనం ఎక్స్‌ప్లాయిట్ చెయ్యబడతాం" అని చెప్పింది.

ఇంద్రనీల్ పెళ్ళి చేసుకోకపోతే మధుబని పరిస్థితి ఏమిటని ఆమెకు కంగారుగా వుంది.

"అతని అవసరాలన్నీ నువ్వు తీరుస్తూ ఉంటే ఇక పెళ్ళి ఎందుకు చేసుకుంటాడు?" అంది మధుబని వదిన.

"వదినా చేసుకుంటాంలే, ఇంద్రనీల్‌దేం ఆలస్యం లేదు. నేనే కాస్త ఆలోచిస్తున్నాను" అంది మధుబని.

"ఎంతవరకు వచ్చింది మీ ప్రేమ. నీతో బాగా ప్రేమగా ఉంటాడా? నీ గురించి పట్టించుకుంటాడా?" అంటూ ఎన్నో ప్రశ్నలు అడిగింది మధుబని వదిన.

"వదినా, నా గురించి వర్రీ అవకు. నీల్ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే- 'కనురెప్పల నుంచి కాళ్ళదాకా ముద్దు పెట్టుకుంటాడు" చెప్పింది మధుబని కాస్త రొమాంటిక్‌గా.

"ఏంటే కాళ్ళంటున్నావ్, కాళ్ళదాకా వచ్చినతను ఆగుతాడా? ఎంతవరకు వచ్చింది మీ వ్యవహారం? ఇదిగో చెప్తున్నాను ఎన్నారై అబ్బాయిని నమ్మావంటే మోసపోతావ్" కోపంగా అంది మధుబని వదిన.

"వదినా! నువ్వనుకున్నట్టు ఏమీకాలేదు. మాకసలు టైంలేదు వదినా ఏ పని చేయడానికి. ఏదో కార్లో వెళుతూ ముద్దు పెట్టుకున్నాడు అంతే. కార్లో అంతకన్న ఏమీ జరగదు, భయపడకు" అంది మధుబని.

"కార్లో కాపురమే చెయ్యొచ్చు. సరే, నాకెందుకు. కొంప ముంచే పనులు చేయకు. ఇండియా అమ్మాయిలకు అదొక్కటే ఎసెట్. అర్థమైందా?" అని ఫోన్ పెట్టేసింది మధుబని వదిన.

"మా వదిన ఫోన్. త్వరగా పెళ్ళి చేసుకొమ్మని చెప్తోంది" అంది మధుబని.

"మరి ఇంకేమిటి ఆలస్యం? గుళ్ళో పెళ్ళి చేసుకుందామా?" అడిగాడు ఇంద్రనీల్.

"అమెరికా గుళ్ళో చేసుకున్న పెళ్ళి ఇండియాలో చెల్లదు. అయినా నాకు పెళ్ళి అక్కరలేదని చెప్పానుగా. నువ్వు ప్రేమగా చూసుకున్నంతకాలం నీతోనే వుంటాను" అంది మధుబని.

** ** **

ఆరోజు అనిరుధ్, ఇంద్రనీల్ చాలా బిజీగా వున్నారు. ఇంటెల్ కంపెనీ నిర్వహిస్తున్న సెమినార్ పనులతో క్షణం తీరిక లేకుండా తిరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ ఎందరో వచ్చారు.

ఎక్కడ చూసినా తెలుగువాళ్ళతో కాన్ఫరెన్స్ హాల్ కళకళలాడుతోంది.

"కాన్ఫరెన్స్ పేపర్స్ రెడీ అయ్యాయా?" అంటూ ఇంద్రనీల్ రూంకొచ్చాడు అనిరుధ్ మరికొంతమంది తెలుగు ఫ్రెండ్స్‌తో.

"నేను ఇప్పుడే వచ్చాను. టేబుల్ మీద చూడు, ఉంటాయి" అన్నాడు ఇంద్రనీల్ మరో పనిచేస్తూ.

పేపర్స్ తీసుకుంటూ, "నీకు మెసేజ్ ఉందిరా" అన్నాడు అనిరుధ్ ఆన్సరింగ్ మెషిన్ వైపు చూస్తూ.

"ఆన్ చేయరా, మన కాన్ఫరెన్స్ వాళ్ళు ఎవరో చేసి వుంటారు" అన్నాడు ఇంద్రనీల్ చేస్తున్న పనిలో నుండి తల ఎత్తకుండా.

అనిరుధ్ ఆన్సరింగ్ మెషిన్ ఆన్ చేసాడు. మధుబని గొంతు. "నీతో పనేమీలేదు. రవికలో కాయిన్స్ దాచుకోమన్నావుకదా. గుర్తొచ్చావు. ఫోన్ చేసాను. అంతే" ముద్దు పెట్టిన చిరుసవ్వడి. తర్వాత ఫోన్ పెట్టేసిన శబ్దం.

ఊహించని ఆ సంఘటనకి సిగ్గుపడిపోయాడు ఇంద్రనీల్. అక్కడున్న వాళ్ళందరూ ఆ మెసేజ్‌ని బాగా ఎంజాయ్ చేసారు. "అనిరుధ్ నన్ను జీవితమంతా ఆట పట్టిస్తాడు" అనుకున్నాడు ఇంద్రనీల్.

** ** **

"ఈ బిజీ లైఫ్‌లో వర్షం చూడాలంటే కుదరదు. వీకెండ్‌లో వర్షం కురిసిందంటే అదృష్టమే" అన్నాడు ఇంద్రనీల్.

'మధు పులిహోరచేయి డిన్నర్‌లోకి' అన్నాడు అనిరుధ్.

"ఒరేయ్, నాక్కాబోయే భార్యచేత పనులు చేయించుకుంటావా?" అన్నాడు ఇంద్రనీల్.

ఇంద్రనీల్ మాటల్ని పట్టించుకోకుండా "మనిద్దరికి మాత్రమే చేయి మధు" అన్నాడు అనిరుధ్.

అంతలో ఒక ట్రైబల్ వాయిస్ గాలిలో తేలుతూ పాటగా ఆ ముగ్గురి చెవులకు సోకింది.

"పీటర్ రాకముందే అతని పాట వస్తుంది. పాట అతని ఐడెంటిటీ" అంటూ తలుపు తీసాడు అనిరుధ్. ముగ్గురు అతని కోసం తలుపు దగ్గర చూస్తున్నారు.

పీటర్ వస్తూనే ఎవర్ని పలకరించడు. మనం విష్ చేసినా మాట్లాడడు. పాట పాడుతూ వస్తాడు. వచ్చి ఒక నిమిషం పాటు లయగా అడుగులువేస్తాడు, అచ్చం మన జానపద నృత్యంలాగా.

పాట దగ్గరైంది. కంపాలా అడవుల్లో మారుమోగే పోరాట గీతం. పాడుతూ లోపలికి అడుగుపెట్టాడు పీటర్. వర్షంలో కొంచెం తడిసివచ్చాడు. వస్తూనే ఒక నిమిషం నృత్యం చేసాడు. అతని చుట్టూ చప్పట్లు కొడుతూ ఇంద్రనీల్, అనిరుధ్, మధుబని. పీటర్ మామూలుగా వున్నప్పుడు ఇంగ్లీషులో మాట్లాడతాడు. బాగా సంతోషంగా వున్నా బాగా కోపంగా వున్నా స్వాహిలి భాషలో మాట్లాడతాడు. మనకు అర్థమైందా లేదా పట్టించుకోడు.

జేబులో నుంచి ఒక ఎన్వలప్ తీసి అనిరుధ్‌తో స్వాహిలి భాషలో మాట్లాడడం మొదలుపెట్టాడు. అతని యాక్షన్ వల్ల అతనేమంటున్నాడో అర్థమవుతుంది. "రెండు రోజుల్నుంచి నీ వెంట తిరుగుతున్నాను ఈ ఎన్వలప్‌లో భాష ఏంటో తెలుసుకోవడానికి. నీకు తెలీకపోతే చెప్పు వెళ్ళిపోతాను" అంటున్నాడు.

ఎన్వలప్ చేతిలోకి తీసుకున్నాడు అనిరుధ్.

"తెలుగురా"అన్నాడు. దానిపైనున్న అడ్రస్ పైకి చదివాడు. "డి.భూమయ్య, కోనేరుకట్ట వీధి, శ్రీనివాసమంగాపురం, తిరుపతి, చిత్తూరుజిల్లా" ఎన్వలప్ లోపలి ఉత్తరాని బయటికి తీసి చదివాడు. తర్వాత పీటర్ వైపు తిరిగి, "ఇది నా మాతృభాషలో రాసిన ఉత్తరం. చారుమతి అని ఒక అమ్మాయి పెళ్ళయి అమెరికా వచ్చింది. భర్త పెట్టే బాధలన్నీ ఇందులో రాసుకుంది వాళ్ళ అమ్మానాన్నకు. కాని ఇక్కడ ఎక్కడుంటుందో మనకు తెలీదు" అన్నాడు.

అది విని పీటర్ చాలా బాధపడ్డాడు. "న్యూజెర్సీ ఏరియాలో దొరికింది నాకు" మళ్ళీ గుర్తుచేసాడు.

న్యూజెర్సీలో వందల తెలుగు కుటుంబాలు ఉన్నాయి. ఎక్కడని వెదకాలి ఈ చారుమతిని? అందరూ ఆలోచిస్తున్నారు.

"ఆ అమ్మాయి సవ్యంగా వచ్చి చెప్తే సఖి సంస్థ సహాయం చేస్తుంది" అంది మధుబని.

"మధు, మీ వదినకు చెప్పు తిరుపతి అడ్రస్ కనుక్కొని, అమెరికాలో భూమయ్య కూతురు ఎక్కడుంటుందో కనుక్కోమని" అన్నాడు ఇంద్రనీల్.

ఆలోచిస్తోంది మధుబని. ఇక ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకూడదు. అడ్రస్ వెతుక్కుంటూ వెళ్ళి చారుమతిని కలవాలి. తెల్లవారినంత వరకు ఎదురుచూస్తే ఆలస్యం అవుతుంది అనుకుంటూ సఖి ఆఫీసుకి బయలుదేరింది. న్యూయార్క్ నగరం నిద్రపోదు అనుకుంది మధుబని సందడిగా వున్న ఇంటర్‌స్టేట్ హైవేని చూసి.



మధుబని వెంటనే ఈ-మెయిల్ ఇచ్చింది వాళ్ళ వదినకు. తర్వాత సఖి ఫర్ సౌత్ ఏషియా ఆఫీసుకు ఫోన్‌లో వివరాలు తెలియజేసింది. ఆ ఉత్తరం మీద దర్యాప్తు చేయమని పీటర్, అనిరుధ్, ఇంద్రనీల్ ఒక కంప్లయింట్ రాసి మధుబని చేతిలో పెట్టారు.

అర్ధరాత్రి మూడు గంటల ప్రాంతంలో మధుబని వదిన ఫోన్ చేసి వివరాలు చెప్పింది. ఆ వివరాల ప్రకారం భూమయ్య కూతురు చారుమతికి పెళ్ళై ఆరు నెలలైంది. భూమయ్య అమెరికా అల్లుడైన ధనంజయకు పది ఎకరాల మాగాణి, మామిడితోట, ఒక ఇల్లు ఇచ్చి పెళ్ళి చేసాడు. పెళ్ళి చేసుకున్న నెలరోజుల్లో ధనంజయ్ చారుమతిని అమెరికా తీసుకువచ్చాడు. అక్కడ భూమయ్య తన ముద్దుల కూతురు సుఖంగా ఉందనుకుంటున్నాడు.

ఒక భూమయ్యేకాదు, పెళ్ళి చేసి అమెరికాకు కూతుళ్లను పంపే అందరు తల్లిదండ్రులు అలాగే అనుకుంటారు. ఇక్కడ భూలోక స్వర్గముందని, ఆ స్వర్గంలో తమ కూతుళ్ళు హాయిగా విహరిస్తూ వుంటారని అనుకుంటారు. పరాయినేలమీద, పరాయిమనుషుల మధ్య, పూర్తిగా తమదికాని సంస్కృతిలో తమ కూతుళ్ళు ఎలా బతుకున్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించరు. అవును, కూతుళ్ళు ఎప్పుడూ పరాయివాళ్ళు కదా! పరాయాధన్! వాళ్ళ అదృష్టం కొద్దీ కాస్త మంచి మొగుడు దొరికితే జీవితం సాఫీగా సాగిపోతుంది. మొగుడు, యజమాని రెండూ ఒకటే- బానిస బంధం. కాస్త మంచి యజమాని దొరకాలని కోరుకోవడం తప్ప ఈ సంబంధం నుండి బయటపడే అవకాశమే లేదు. కనీసం మంచి యజమానిని ఎన్నుకోవడానికి లేదా పాత యజమానిని వదిలి కాస్త మెరుగైన యజమాని దగ్గరికి వెళ్ళడానికి అవకాశం కూడా లేదు.

ఆలోచిస్తోంది మధుబని. ఇక ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకూడదు. అడ్రస్ వెతుక్కుంటూ వెళ్ళి చారుమతిని కలవాలి. తెల్లవారినంత వరకు ఎదురుచూస్తే ఆలస్యం అవుతుంది అనుకుంటూ సఖి ఆఫీసుకి బయలుదేరింది. న్యూయార్క్ నగరం నిద్రపోదు అనుకుంది మధుబని సందడిగా వున్న ఇంటర్‌స్టేట్ హైవేని చూసి.

సఖి ఫర్ సౌత్ ఏషియాలో కంప్లయింట్ ఇచ్చింది మధుబని. డొమెస్టిక్ వయొలెన్స్ సెల్ ఇరవైనాలుగు గంటలు పనిచేస్తుంది. కాబట్టి క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీం అందుబాటులో వుంటుంది. మధుబనితోపాటు మరో నలుగురు కలిసి వ్యాన్‌లో బయలుదేరారు. చారుమతి ఇంటి అడ్రసు కనుక్కోవడం పెద్ద కష్టమేమీ కాలేదు.

ఆరోజు ఉదయం తన జీవితంలో కొత్త వెలుగులు తెస్తుందని తెలియని చారుమతి కిటికీలో నుండి బయటికి చూస్తోంది. వ్యాన్ దిగి తమ ఇంటివైపు వస్తున్న అమ్మాయిల్ని చూసి సంబరంగా తలుపు తీసింది.

"మీరేనా చారుమతి?" అడిగింది మధుబని.

"అవునండి" అంటూ తల ఊపింది చారుమతి.

"మీవారు ఉన్నారా?"

"స్నానం చేస్తున్నారు"

ఇక ఆలస్యం చేయదల్చుకోలేదు మధుబని. గబగబా అడిగింది- "ఈ ఉత్తరం మాకు చెత్తకుండీలో మీ ఇంటికి చాలా దూరంలో దొరికింది. మీరు రాసిందేనా?"

తను రాసిన ఉత్తరం భర్త చెత్తకుండీలో పారేసాడని తెలిసాక ఆమె దుఃఖం కట్టలు తెంచుకుంది.

"మేం నీకోసమే వచ్చాం. నీ ఉత్తరం చదివాం. నిన్ను మీ ఊరికి పంపిస్తాం. నీ భర్త ముందు మేం అడిగిన దానికి జవాబు చెప్పు" అంది మధుబని.

ఇంతలో ధనంజయ వచ్చాడు. హలో లేడీస్ అంటూ చాలా మర్యాదగా పలకరించాడు. లోపలికి రమ్మని ఆహ్వానించి కూర్చోబెట్టాడు.

మధుబని అసలు విషయం కావాలని దాచి చెప్పింది- "మేము సఖి సంస్థ నుండి వచ్చాం. అమెరికాలో స్థిరపడిన కుటుంబాల గురించి వివరాలు సేకరిస్తున్నాం. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ గురించి" అంది.

"మీ పేరు?" అడిగింది మధుబని.

"ధనంజయ్. కాని డేన్ అని పిలవండి" అన్నాడు.

"మీ భార్య గురించి చెప్పండి" అంది.

"చెప్పటానికి ఏమీలేదు. ఊర్లో పిడకలుచేసేది, నేను దీన్ని పెళ్ళి చేసుకుని అమెరికా తెచ్చాను. ఇది అమెరికాలో ఉండబోతుందని ఎప్పుడూ ఊహించి ఉండదు. దీనికి ఎంతసేపు సంగటి, జొన్నరొట్టెలే తప్ప మన పిజ్జా, బర్గర్, ప్యాన్‌కేక్, కెంటకీ ఫ్రైడ్ చికెన్‌లాటివి నచ్చవు" అన్నాడు.

"మరి మీ భార్య మీతో సుఖంగా ఉందా?" అడిగింది మధుబని.

"దానికి పట్టిన అదృష్టాన్ని మీరు దాని నోటితోనే వినండి" అన్నాడు చాలా ధీమాగా.

"మేల్ ఇగో. బొత్తిగా తెలివిలేని మనిషి. ఉత్తరం చెత్తకుండీలో పడేసాడా, ఇప్పుడేమో స్వయంగా చారుమతిని పిలుస్తున్నాడు. ఆమె స్టేట్‌మెంట్ రికార్డ్ చేయడానికి మంచి అవకాశం. ఈ మనిషికి అమెరికాలో ఏ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగం ఇచ్చింది?" అని ఆశ్చర్యపోయింది మధుబని.

(తరువాయి భాగం వచ్చేవారం)